# వార్తలు @ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

LVPEI
So that all may see
LV Prasad Eye Institute

జూన్ 2020



## డా పరా, మిమ్మల్ని ఎప్పటికీ మరచిపోలేము

ఆఫ్థల్మాలజీ రంగంలో, ముఖ్యంగా సామాజిక కంటి ఆరోగ్య రంగంలో ఒక ప్రముఖుడు, ప్రేమగా డా పరా అని పిలిచే డా రామచంద్ర పరరాజశేగరం ఒక దిగ్గజ నాయకుడు, అద్భుతమైన వైద్యుడు, పరిశోధకుడు మరియు అన్నింటికంటే ఒక గొప్ప మానవతావాది. డా పరాతో మా ప్రగాఢ అనుబంధానికి మేము ఎప్పటికీ విలువనిస్తాము. ఆయనకు అత్యంత ప్రియమైన సమాజంలోని ప్రజలకు మరెంతో చేయడానికి మనకు ఆయన జీవితం స్ఫూర్తిని ఇస్తూనే ఉంటుంది.

More

## అన్ని భద్రతా చర్యలనూ పాటిస్తూ....

మా రోగులు మరియు బృందంలోని సభ్యుల భద్రతను నిర్ధారించడానికి అవసరమైన అన్ని చర్యలతో మేము క్రమంగా మా సేవలను తిరిగి ప్రారంభిస్తున్నాము.

మేము దీన్ని సరైన మార్గంలో ఎలా చేస్తున్నామో ఇక్కడ ఉంది!



## గౌరవాలు మరియు పురస్కారాలు



**డా కోమల్ అగర్వాల్:** ఆమె చేసిన ఒక మాన్యుస్క్రిప్ట్ సమీక్షను అసోసియేషన్ ఫర్ రిసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆఫ్థల్మాలజీ అధికారిక పత్రికయిన ట్రాన్స్లేషనల్ విజన్ సైన్స్ & టెక్నాలజీ "అసాధారణమైన మంచి సమీక్ష"గా శ్రేణీకరించారు.

More



**డా వివేక్ దవే:** ఏషియా పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్థల్మాలజీ కాంగ్రెస్ స్టాండింగ్ కమిటీ బోర్డులో 'అసోసియేట్ మెంబర్'గా ఆహ్వానించబడ్డారు.

More




**డా ప్రశాంత్ గార్గ్:** ప్రపంచ ఆరోగ్య సంస్థలోని 'గ్లోబల్ యాక్షన్ ఫ్రేంవర్క్ ఫర్ ట్రాన్స్‌పోర్టేషన్' బృందానికి 'సాంకేతిక సలహాదారు'గా నియమించబడ్డారు. అవయవ మార్పిడులకోసం నిబంధనలు, ప్రమాణాలు మరియు విధానాలను ఏర్పాటు చేయడంపై మరియు అవసరమైనచోట సాంకేతిక మద్దతును అందించడంపైనకూడా ఈ బృందం దృష్టి సారించనున్నది.

More

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా బ్రిటిష్ రాజకుటుంబంతో జరిగిన ప్రపంచవ్యాప్త సంభాషణలో భాగంగా భారతదేశంనుంచి ఎల్విపిఇఐకు చెందిన జి విజయ (నెట్‌వర్క్ హెడ్, నర్సింగ్) మరియు బి యమున (నర్స్ ఎడ్యుకేటర్) తో సహా నలుగురు నర్సులు పాల్గొన్నారు. వారు కౌంటెస్ ఆఫ్ వెస్సెక్స్ సోఫీ మరియు డచ్చెస్ ఆఫ్ కేంబ్రిడ్జ్ కాథరిన్ తో సంభాషించారు.



ఎల్విపిఇఐ సీనియర్ మేనేజ్‌మెంట్ బృందం వ్యవస్థలోని నర్సులందరినీ రోగుల సేవపట్ల వారి అంకితభావానికి మరియు నిబద్ధతకు సత్కరించారు.

More

## కొనసాగుతున్న సంరక్షణా చక్రం

"ఒక యువ గిరిజనుడి చూపును రక్షించడంలో ఎల్విపిఇఐ బృందం ఎలాగ సహాయపడిందనేది నమ్మశక్యంకాని విషయం. అతను కట్టెలు తీసుకురావడానికి అడవిలోకి వెళ్ళినప్పుడు ఒక ముళ్ళపొదవలన కంటికి తీవ్రమైన గాయమయింది. అతను తన మారుమూల గ్రామంనుంచి ఒడిషా మునిగుడాలో మా ఆఫీసు ప్రాంగణంలో ఉన్న ఎల్విపిఇఐ దృష్టి కేంద్రానికి రావడానికి తొమ్మిది కిలోమీటర్లు నడిచివచ్చాడు. కోవిడ్ కారణంగా కేంద్రం మూసివేసారు. కానీ, ఇది సంరక్షణలో జాప్యం తీసుకురాలేదు. ఎల్విపిఇఐ బృందం వెంటనే మాకు మార్గదర్శకం చేస్తూ, అతనిని రాయగడలోని వారి ద్వితీయశ్రేణి కేంద్రానికి తీసుకువెళ్ళమని చెప్పారు. అక్కడి డాక్టర్ మరియు సిబ్బంది అందించిన తక్షణ నాణ్యమైన సంరక్షణవలన అతని చూపును రక్షించగలిగారు. ఇప్పుడు అతను చాలా బాగున్నాడు."

**శ్రీ ఎలయాజర్ రోజ్,** అధ్యక్షులు
న్యూ హోప్ రూరల్ లెప్రసీ ట్రస్ట్, ఒడిషా

## పిపిఈ కిట్లకు లభించిన మద్దతు




ఫ్రంట్-లైన్ సిబ్బందికొరకు మాస్కులు, చేతి శానిటైజర్లు, మొదలైనవాటితో కూడిన పిపిఈ కిట్లను అందించి దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ ఎల్విపిఇఐకు మద్దతునిచ్చింది.

More

## వెబినార్ శిక్షణా సెషన్లు

**బహిర్గత ప్రేక్షకులకు సెషన్లు:** ప్రాక్టీస్ చేస్తున్న ఆఫ్థల్మాలజిస్టులు మరియు ఆప్టోమెట్రిస్టులకు వెబినార్ సెషన్లు నిర్వహించబడ్డాయి. ఇందులోని అంశాలు – స్క్లెరిటిస్, రక్తరహిత డక్రయోసిస్టోర్హినోస్టోమీ శస్త్రచికిత్స, బైనాక్యులర్ దృష్టి మరియు ఆర్థోప్టిక్స్.

**అంతర్గత బృందాలకు సెషన్లు:** బయోమెడికల్ సిబ్బంది, టెక్నీషియన్లు, ఫెల్లో ఆఫ్థల్మాలజిస్టులు, నర్సులు, మొదలైనవారికి నిరంతర వృత్తి వికాసం మరియు నైపుణ్యాల మెరుగుదలపై కేంద్రీకరించే ఒక ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాల శృంఖలలు నిర్వహించబడ్డాయి.

**ఆహ్వానిత ఉపన్యాసాలు:** మా ఫాకల్టీ సభ్యులలో చాలామంది ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడిన అనేక ఆహ్వానిత ప్రసంగాలు మరియు ఉపన్యాసాలు వెలువరించారు.

## ఎల్విపిఇఐ పూర్వ విద్యార్థుల బృందం బలానికి ఒక అద్భుతమైన సాక్ష్యం



ఎల్విపిఇఐలో అంతర్జాతీయ కార్నియా ఫెల్లో, అజర్బైజాన్ దేశానికి చెందిన ఖురామన్ రంజనోవా తన భర్త, ఆడబడుచుతో జార్జియా వెళ్ళే విమానాన్ని ఎక్కడానికి మే 27న ఢిల్లీ చేరవలసి ఉన్నది. లాక్‌డౌన్ సమయంలో హైదరాబాదునుంచి విమానాలు వెళ్లకపోవడంవలన, ఎల్విపిఇఐ వారికి అవసరమైన అన్ని అనుమతులతో ఒక అద్దె వాహనం సమకూర్చింది. వారు మే 22వ తేదీన రోడ్డుమార్గంద్వారా బయలుదేరారు. వారు హైదరాబాద్–అదిలాబాద్–నాగపూర్–సాగర్–ఝాన్సీ–గ్వాలియర్–ఆగ్రా–ఢిల్లీ వెంట 1600 కిలోమీటర్ల కఠిన దూరాన్ని ప్రయాణించారు. భారత వేసవిలో ఇది ఎవరికైనా ఖచ్చితంగా ఒక ఒత్తిడితో కూడుకున్న ప్రయత్నం.

కానీ, ఎల్విపిఇఐ పూర్వ విద్యార్థి బృందం మరియు వారి పరిచయస్థులనుంచి త్రోవ పొడుగునా వారు పొందిన మద్దతు దీనిని తేలికపరచి, వారికి ఒక చిరస్మరణీయ అనుభవంగా నిలిచింది. పూర్వ విద్యార్థి బృందానికి ఖురామన్ తాము ప్రయాణిస్తున్న స్థానాలను తెలియపరుస్తూ వచ్చింది. వారిలో చాలామంది రాష్ట్రాల సరిహద్దులలోనుంచి వీరి ప్రయాణాన్ని ట్రాక్ చేస్తూ, సహాయం, సలహా, శుభాకాంక్షలు అందిస్తూ, అవసరమైన అనుమతులు తీసుకోవడానికి, భోజనం మరియు వసతి సమకూర్చడానికి తమ పరిచయస్థులను అప్రమత్తం చేస్తూ మే 24వ తేదీ సాయంత్రం సురక్షితంగా ఢిల్లీకి, చివరిగా మే 27వ తేదీ రాత్రి అజర్బైజాన్ చేరేవరకూ ప్రత్యక్షంగా ప్రయాణీకులకు తోడుగా నిలిచారు.

పూర్వ విద్యార్థుల బృందం శక్తికి, ఎల్విపిఇఐ పూర్వ విద్యార్థి వ్యవస్థను కట్టి ఉంచే అందమైన బంధానికి ఇది ఒక అద్భుతమైన తార్కాణం!

## మే నెలలో మా మద్దతు

2 కోట్ల 84 లక్షల ప్రజలకు సేవ చేసాము. అందులో క్లిష్టతతో సంబంధంలేకుండా 50% పూర్తిగా ఉచితం.

అవసరంలో ఉన్న మరింతమందిని చేరుకోవడంలో మీ మద్దతు మాకు సహాయపడుతుంది.

Make a donation
Save Vision
Save Life
Save Tax